GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 100 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 17-12-2024 | పేజీలు : 3



**పోలవరం ప్రాజెక్టును సందర్శించిన చంద్రబాబు**

**టి మీడియా, డిసెంబర్ 16,పోలవరం:**

ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ఏరియల్ వ్యూ ద్వారా పోలవరం ప్రాజెక్టు పరిశీలించారు. హిల్ వ్యూ పాయింట్ నుంచి కూడా పోలవరం డ్యామ్ ను పరిశీలించారు. గ్యాప్-1, గ్యాప్-2 పనులతో పాటు డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను కూడా చంద్రబాబు పరిశీలించారు. తన పర్యటన సందర్భంగా ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. ఇక, పనులు జరుగుతున్న తీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అధికారులు, పోలవరం ప్రాజెక్టు ఇంజినీర్లతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతటి ప్రాధాన్యతా అంశమో వారికి వివరించారు. పోలవరం ప్రాజెక్టు భవిష్యత్ నిర్మాణాల షెడ్యూల్ ను చంద్రబాబు విడుదల చేయనున్నారు.

# హరిత విప్లవం దిశగా అడుగులు



- **రేవంత్ సర్కార్ కిలక నిర్ణయం**
- **చెరువులు, కుంటలకి పూర్వవైభవం**

**టీ మీడియా, డిసెంబర్ 16,హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణలో చెరువులు, కుంటల పరిరక్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.కనమరుగవుతున్న చెరువులు, కుంటలను అభివృద్ధి చేస్తూ..వాటికి పూర్వవైభవం తీసుకొచ్చే పనికి శ్రీకారం చుట్టింది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయ్యింది. స్వరాష్ట్రంలో పదేళ్లుగా ఎదురే లేదనుకున్న గులాబి పార్టీని ఓడించి, తెలంగాణకు రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఇక అంతే దూకుడుగా రేవంత్ రెడ్డి పాలనలో దూసుకుపోతున్నారు. ఈ క్రమంలోనే సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు సీఎం. ప్రపంచవ్యాప్తంగా సవాలుగా మారుతోన్న వాతావరణ మార్పులను అధిగమించేందుకు రేవంత్ రెడ్డి ఈ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించారు. కాలుష్య నియంత్రణ, పర్యావరణ పునరుద్ధరణ, పునరుత్పాదక ఇంధనం తోపాటు తెలంగాణకు పచ్చదనం భవిష్యత్ తరాలకు అందించేందుకు కీలక ముందడుగు వేశారు.పర్యావరణ పునరుద్ధరణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ముఖ్యమైన ప్రాజెక్టుల్లో సరస్సులు, చెరువుల పునరుద్ధరణ ప్రధానమైంది. ఒకప్పుడు చెరువులకు, సరస్సులకు పెట్టింది పేరైన భాగ్యనగరంలో కబ్జాల కారణంగా చెరువులు, కుంటలు కుదించుకుపోయి, ఉనికిని కోల్పోతున్నాయి. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే హైడ్రా పేరుతో ప్రత్యేక వ్యవస్థను ప్రవేశపెట్టారు. దీంతో చెరువుల్లోని అక్రమ కట్టడాలను పని పడుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరు 75 చెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు.హైదరాబాద్ మహానగరం పరిధిలోని మొత్తం 2000 చెరువుల రూపురేఖలు మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా నిర్జీవమైన నీటి వనరులను పునరుద్ధరించనున్నారు. జీవవైవిధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు భూగర్భ జలాలు నిండేలా ప్రణాళికలు చేస్తున్నారు. వలస పక్షులను తిరిగి తెలంగాణ గడ్డపై విహారించేలా ఫ్లాన చేస్తున్నారు. చెరువులకు కొత్త శోభ తీసుకురావడంతో ఫ్లెమింగోలు, రెడ్ బ్రెస్టెడ్ ఫ్లైక్యాచర్ వంటి జాతులకు చెందిన పక్షులు తిరిగిరావాలని భావిస్తున్నారు. పర్యావరణ పునరుద్ధరణతో పాటు మానవాళికి ఎంతో ప్రయోజనంచేకూర్చనుందనిప్రకృతిప్రేమికులుఅభిప్రాయపడుతున్నారు.జీవ వైవిధ్యానికి సరైన చిరునామా అమీన్‌పూర్ చెరువు. రకరకాల పక్షులు, జంతువులకు నిలయం ఇది. ఏకంగా 350 ఎకరాల్లో విస్తరించిన అమీన్‌పూర్ చెరువు.. పెద్దచెరువు, కొత్తచెరువు, కొమ్ముచెరువు అనే మూడు చెరువుల గొలుసుకట్టు. ఇంత పెద్ద చెరువును కబ్జాలకు గురైంది. పెద్ద చెరువు నుంచి తూముల ద్వారా వచ్చే నీటిని సైతం కబ్జాదారులు మూసివేశారు. కొత్త చెరువును దాదాపు ఆనవాళ్లు లేకుండా చేశారు. ఈ మధ్య పెద్ద చెరువుకు సబంధించిన అలుగు, తూములు మూసివేయడంతో వర్షం వచ్చినప్పుడు ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందిపడుతున్నారు అమీన్‌పూర్ వాసులు. దీనికితోడుపశుపక్షాదులకు నిలయమైన అమీన్‌పూర్వలసపక్షులుఅంతరించిపోతున్నాయి. చెరువు వద్దకు రావడమే మానేశాయి.ఈ నేపథ్యంలో చెరువుల పరిరక్షణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. పర్యావరణాన్ని కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలని సంకల్పించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమీన్‌పూర్ చెరువు వద్ద కనిపించిన అరుదైన రెడ్ ఫ్లైక్యాచర్‌కు సంబంధించిన చిత్రాన్ని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పంచుకున్నారు. పర్యావరణ పునరుద్ధరణ కోసం సాగుతోన్న కార్యక్రమాలకు ఇది సాక్ష్యమని సీఎం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. అమీన్ పూర్ చెరువుకు పూర్వవైభవం రావటమే కాకుండా.. జీవ వైవిద్యం కూడా తిరిగి సంతరించుకుంది. ఇందుకు నిదర్శనమే.. ఫ్లైక్యాచర్ లాంటి అరుదైన జాతి పక్షులు ఇక్కడికి విచ్చేయటమే అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# కుట్రతో పోలవరం నాశనం

- **రూ.2400 కోట్లు అదనపు ఖర్చు**
- **రూ.2,340 కోట్లు దారిమళ్లాయి**
- **పోలవరంలో చంద్రబాబు**



**టి మీడియా, డిసెంబర్ 16, పోలవరం :**

అసమర్థత, అవగాహన రాహిత్యం, అవినీతి, కుట్రతో పోలవరాన్ని నాశనం చేశారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టులో సోమవారం ఆయన పర్యటిస్తున్నారు. తొలుత పోలవరం ప్రాజెక్టు హిల్ వ్యూ హెలిపాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి హిల్ వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనుల గురించి అధికారులు వివరించారు. పోలవరం పనులపై అధికారులు, ఇంజినీర్లతో చంద్రబాబు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ%ొ% అప్పర్, లోయర్ కాపర్ డ్యామ్, డ్రమాఫ్రమ్ పనులను పరిశీలించామని, 2020లో వరద ఉధృతితో ఇవన్నీ దెబ్బతిన్నాయన్నారు. నిర్మాణాల కింద మట్టి కోతకు గురి కావటంతో 200మీటర్లలో మట్టి దెబ్బతిందని వివరించారు.ఇప్పుడు ఇసుక తెచ్చి హైడ్రో కాంప్రెషన్ చేస్తున్నామని, ఈ పనులకు రూ. 2400కోట్లు అదనంగా ఖర్చవుతోందన్నారు. కొత్త డయాఫ్రం పనులకు రూ.950 కోట్లు ఖర్చు అవుతోందని, పాత డయాఫ్రంను రూ. 450 కోట్లుతో పూర్తి చేశామన్నారు. , శాండ్ ఫిల్లింగ్ కు రూ.360 కోట్లు, డీ వాటరింగ్ కు రూ. 211కోట్లు ఖర్చు అవుతోందన్నారు. ఇక నిర్మాణ ఖర్చులూ పెరుగుతున్నాయన్నారు. కాస్ట్ సిమెంట్ రేట్లు , లేబర్ ఖర్చులు పెరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.. 8,242 కోట్లు ఇస్తే రూ. 2,340 కోట్లు దారి మళ్లించారని, రూ. 2000 కోట్ల పనులు నిలిపి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. .తాము 70 శాతం పనులు పూర్తి చేస్తే గత ప్రభుత్వం కేవలం 3.84 శాతం పనులే చేసిందన్నారు. ఇక కాలువ ల పనులు జరగాలన్నారు. అంతర్జాతీయ నిపుణుల నివేదిక ప్రకారం ప్రధానికి, ఆర్థిక మంత్రిని నిధులు పెంచాలని అభ్యర్థించామన్నారు.ఇప్పటి వరకూ ఫేజ్వన్ పనులు లేవు. కానీ త్వరిత గతిన అంచెల వారీగా ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావించిందని, రూ.12,157 కోట్లు మంజూరు చేసి రూ. 2300 కోట్లు విడుదల చేసిందని సీఎం చంద్రబాబు వివరించారు. వర్క్ స్పీడ్ పెంచటానికి పోలవరం ఎడమ కాలువ పనులు ప్రారంభించేందుకు అనకాపల్లి వరకూ టెండర్లు పిలిచామన్నారు. అప్రోచ్ రోడ్ల పనులు, డీవాటరింగ్ పనులు చేస్తామన్నారు. దెబ్బతిన్న డయాఫ్రం వాల్ పనులను పక్ వర్క్ స్టార్ట్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ పనులను జనవరి 2న ప్రారంభిస్తామన్నారు. ఈసీఆర్ గ్యాప్ 1, ఈసీఆర్ గ్యాప్ 2 పనులను 2026 మే జూన్ లోపు చేస్తే.. మంచిదన్నారు. కుడికాలువ, ఎడమ కాలువ పనుల ఏడాదిన్నర లోపు పూర్తి చేయాలన్నారు. అప్రోచ్ పనులన్నీ.. స్పిల్ చానల్, పైలట్ చానల్ పనులు, రెగ్యులేటర్ పనులను 2027 ఫ్రిబ్రవరి నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ పనులకు 16,400 ఎకరాల భూమిని సేకరించాలని, భూసేకరణను 2025 ఏప్రిల్ నాటికి.. ఆర్ ఆర్ ప్యాకేజీని 2026 నాటికి పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని వివరించారు.

**ఇది ఏపీకి జీవనాడి**

పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని సీఎం చంద్రబాబు తెలిపారు. పోలవరం వల్ల 7.20 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు ఉందని తెలిపారు. 28 లక్షల మందికి తాగునీరు, 960 మెగావాట్ల విద్యుదుత్పత్తి ఉందని తెలిపారు. పోలవరం, అమరావతి రెండు కళ్లు అని చెప్పారు. పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తే ఏపీకి గేమ్ ఛేంజర్‌గా తయారువుతుందని చెప్పారు. పట్టిసీమ ద్వారా కృష్ణా నదికి అనుసంధానం చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తే ఏపీకి గేమ్ ఛేంజర్‌గా తయారువుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

**పట్టిసీమతో కృష్ణానదికి అనుసంధానం.**

పట్టిసీమ ద్వారా కృష్ణానదికి అనుసంధానం చేశాం. త్వరలో నేరుగా కృష్ణా నుంచి సాగర్ కెనాల్‌కు పూర్తి చేయాలి. గొల్లాపల్లి రిజర్వాయర్ వస్తే మనకు ఇబ్బంది ఉండదు.వెలిగొండ ఇరిగేషన్‌కు కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి వస్తుంది. అక్కడి నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకెళ్లొచ్చు. విశాఖకు తరలిస్తూ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వంశధారకు నీళ్లు.. ఇది పూర్తి చేయగలిగితే అన్ని జిల్లాలకు ఎంతో ఉపయోగం. శ్రీకాకుళం నుంచి కర్నూలు, నెల్లూరు, తిరుపతి వరకు నీటి సమస్య ఉండదు. ప్రాజెక్టు ప్రాముఖ్యత చూస్తే 50 లక్షల క్యూసెక్కులు డిశ్చార్జ్ చేసే సామర్థ్యం. 93 మీటర్లు డయా ఫ్రం వాల్ అత్యంత ఎత్తైన స్పిల్ వే గేట్లు ఉంటుంది. బహుళ ప్రయోజనాల కోసం వినియోగించే ప్రాజెక్టు పోలవరం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# జాబ్ క్యాలెండర్ ప్రకారంగానే నోటిఫికేషన్లు..

**డిప్యూటీ సీఎం భట్టి**



**టి మీడియా, డిసెంబర్ 16,హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు విభాగాలు, శాఖల్లో ఉద్యోగ ఖాళీలు అంచనా వేసి.. ఆ ప్రకారంగానే టీజీపీఎస్సీ పరీక్షల నిర్వహణ చేపడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరక ఉఆయన శాసన మండలిలో మాట్లాడారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని, కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు నిర్వహించిన అన్ని పరీక్షలను ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. ఇప్పటికే ఉద్యోగాల భర్తీ కోసం జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేశామని, జాబ్ క్యాలెండర్ ప్రకారమే దశలవారీగా ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు. అలాగే జాబ్ క్యాలెండర్ మేరకు నోటిఫికేషన్లు సైతం విడుదల చేస్తామని, అందులో ఎలాంటి మార్పు ఉండబోదని పేర్కొన్నారు

# ఆర్థికమంత్రి ఆరోపణలు

**గట్టి కౌంటరిచ్చిన ఖర్గే**



**టి మీడియా, డిసెంబర్ 16,న్యూఢిల్లీ :**

పార్లమెంటు శీతాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. సోమవారం రాజ్యసభలో భారత రాజ్యాంగంపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాడి వేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గట్టిగా కౌంటరిచ్చారు. కులగణనకు వ్యతిరేకిస్తున్న బిజెపి, అందరినీ మోసం చేసేందుకు జుమ్లా (అసత్యాలు) వల్లెవేస్తోందని, తమ పార్టీని నిందిస్తోందని ఖర్గే మండిపడ్డారు. బిజెపి కన్నా వేగంగా తమ ప్రభుత్వమే వేగంగా మహిళా రిజర్వేషన్లను అమలు చేస్తుందని అన్నారు. కుటుంబ పాలన కోసం కాంగ్రెస్ యథేచ్ఛగా రాజ్యాంగ సవరణలు చేసిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపించారు. 1976, డిసెంబర్ 18న అప్పటి రాష్ట్రపతి 42వ రాజ్యాంగ సవరణ చట్టానికి ఆమోదం ప్రకటించడంతో ఎమర్జెన్సీ విధించారని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో సరైన కారణం లేకుండానే లోక్‌సభ పదవీకాలాన్ని పొడిగించారని, ఆ సమయంలో మరో రాజ్యాంగ సవరణతో మొత్తం ప్రతిపక్షాన్ని జైలుకు పంపారని ఆరోపించారు.

## ఇరు దేశాల మధ్య

# రక్షణ సహకార ఒప్పందం

**ప్రధాని నరేంద్ర మోడీ**



**టీ మీడియా, డిసెంబర్ 16,న్యూఢిల్లీ :**

భారత్ –శ్రీలంకల మధ్య త్వరలో రక్షణ సహకార ఒప్పందం కుదుర్చుకోవాలని నిర్ణయించినట్లు సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. భూ జల అధ్యయనంపై ఇరు దేశాలు పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. ప్రాంతీయ శాంతి, భద్రత మరియు అభివృద్ధికి కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్ ఓ ముఖ్యమైన వేదికగా ఇరుదేశాలు భావిస్తున్నాయని శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకెతో కలిసి చేసిన సంయుక్త ప్రకటనలో ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలు మన నాగరికతతో ముడిపడి ఉన్నాయని అన్నారు. భారత్‌లో పాలీ భాషకు క్లాసికల్ లాంగ్వేజ్ హోదా ఇచ్చినపుడు, శ్రీలంకలో కూడా వేడుకలు జరుపుకున్నారని అన్నారు. శ్రీలంక అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తన తొలి విదేశీ పర్యటన కోసం భారత్‌ను ఎంచుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. రెండు దేశాలు భవిష్యత్ దృక్పథాన్ని అనుసరించాయని ప్రధాని ప్రక టించారు. ఆర్థిక సహకారంలో భాగంగా పెట్టుబడి ఆధారిత వృద్ధి, కనెక్టివిటీకి ప్రాధాన్యతనిచ్చామని అన్నారు. డిజిటల్, భౌతిక మరియు ఇంధన కనెక్టివిటీ తమ భాగస్వామ్యానికి ముఖ్యమైన మూలస్తంభాలుగా ఉంటాయని తాము నిర్ణయించుకున్నామని అన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకె ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్న సంగతి తెలిసిందే. సోమవారం ఆయన ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.

# సంక్రాంతి తరువాత కొత్త తెల్ల రేషన్ కార్డులు

- **కులగణన సర్వే ఆధారం**
- **శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**టీ మీడియా, డిసెంబర్ 16,హైదరాబాద్ :**

సంక్రాంతి తరువాత కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీ ప్రక్రియను మొదలు పెట్టబోతున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర శాసనమండలిలో ఇవాళ జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో కోదండరెడ్డి, మీర్జా రియాజుల్ హసన్ ఏఫెండి లతో పాటు జీవన్ రెడ్డి, సత్యవతి రాథోడ్ తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఉత్తమ్ సమాధానమిస్తూ ప్రభుత్వ అంచనా ప్రకారం కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండ వచ్చని సూచన ప్రాయంగా సభకు వివరించారు.తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన చెప్పారు.కొత్త రేషన్ కార్డుల మంజూరికి తాజాగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటామన్నారు.కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో రాష్ట్ర ప్రభుత్వంపై అదనంగా 956 కోట్ల భారం పడుతుందన్నారు.ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు జారీ చెయ్యబోతున్నట్లు ఆయన వెల్లడించారు.ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు గాను మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

తనను చైర్మన్ గా సహచర మంత్రులు దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు సభ్యులుగా ఉన్న ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై సిఫారసులను క్యాబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు ఆయన తెలిపారు. తెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టు కు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. అంతే గాకుండా రాష్ట్రంలోని శాసనసభ్యులు,శాసనమండలి సభ్యులు, లోకసభ, రాజ్యసభ సభ్యుల నుండి సేకరించిన సూచనలను కుడా మంత్రివర్గ ఉప సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి అర్హతా ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు రాష్ట్ర క్యాబినెట్ ముందుంచినట్లు ఆయన తెలిపారు.

మిగతా 3లో..

# సిడాప్ సిఇఓగా బాధ్యతలు

- స్వీకరించిన పాలడుగు నారాయణ స్వామి



**టీ మీడియా, డిసెంబర్ 16,అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన, వ్యాపార అభివృద్ధి సంస్థ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఎపి -సీడాప్) ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా పాలడుగు నారాయణ స్వామి బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ప్రాంగణంలోని నందమూరి తారక రామారావు పరిపాలనాభవనంలోని సిడాప్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. 2022 నవంబరు నుండి రాజ్ భవన్ లో గవర్నర్ ఉప కార్యదర్శిగా నారాయణ స్వామి వ్యవహరిస్తున్నారు. మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని నైపుణ్యాభివృద్ధి, శిక్షణా విభాగంలో అంతర్భాగంగా ఉన్న సిడాప్, గ్రామీణ యువతకు అవసరమైన ఉద్యోగ శిక్షణను అందించి వారి ఉపాధికి మార్గం చూపుతోంది. ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను నిర్వర్తించి గణనీయంగా యువత ఉపాధిని పొందగలిగేలా ప్రయత్నిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నైపుణ్యాభివృద్దికి గణనీయంగా నిధులు తీసుకువచ్చే క్రమంలో తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి, 2012 బ్యాచ్ గ్రూప్ 1 అధికారిగా దశాబ్దానికి పైగా అంకితభావంతో నారాయణ స్వామి సేవలు అందిస్తుండగా, అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా తన వృత్తిని ప్రారంభించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అనంతపురం డివిజన్‌లో 2020 మే నుండి 2021 జూన్ వరకు, మైలవరం, విజయవాడ డివిజన్లలో 2021 జూలై నుండి 2022 నవంబర్ వరకు పనిచేసారు. అనంతపురం నంద్యాల, చిత్తూరు యూనిట్‌లలో ప్రొహిబిషన్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్, కడపలో అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డిస్టిలరీ అధికారిగా పనిచేసారు. నారాయణ స్వామి అందించిన అసాధారణ సేవలకు గాను అనేక అవార్డులను అందిపుచ్చుకున్నారు. 2016లో చిత్తూరు జిల్లా కలెక్టర్ నుండి కమెండేషన్ సర్టిఫికేట్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కమిషనర్ నుండి 2021, 2022లలో మెరిటోరియస్ సర్టిఫికేట్ పొందారు. విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును నియంత్రించేందుకు ఇతోధికంగా సేవలు అందించిన పాలడుగు నారాయణ స్వామి ప్రభుత్వం నుండి ప్రశంసలు అందుకున్నారు.



## ఉద్యోగుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా

- ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 16, వనపర్తి బ్యూరో :** రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న 19,300 మంది సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. సోమవారం మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో చిన్నారెడ్డితో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ప్రతినిధులు భేటీ అయ్యారు. సమస్యల పరిష్కారం కోసం గత వారం రోజుల నుంచి సమ్మె చేస్తున్న తమకు అనుకూలంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని వారు చిన్నారెడ్డి ని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలని, ఉద్యోగుల రీ ఎంగేజ్ విధానాన్ని తీసివేయాలని, ప్రతి ఉద్యోగికి బీమా సౌకర్యం కల్పించాలని పదవీ విరమణ చేసిన వారికి బెనిఫిట్స్ ఇవ్వాలని వారు చిన్నారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ భేటీలో మాజీ ఎమ్మెల్సీ బి మోహన్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి వెంకట్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, సహా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ గజగజ..

- ఆరేళ్ల తర్వాత మళ్లీ విజృంభిస్తున్న చలి



**టీ మీడియా, డిసెంబర్ 16,హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. అల్పపీడన ప్రభావంతో ఉదయం, రాత్రి వేళల్లో చలిపంజా విసురుతోంది. గత ఆరేళ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. చలితీవ్ర వల్ల రాత్రి 9 గంటల తర్వాత హైదరాబాద్ నగరంలో చాలా వరకు రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉదయం 7 గంటల తర్వాతగానీ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 10 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో అత్యల్పంగా 6.3 డిగ్రీల సెల్సియస్ నమోదైంది.ఆ తర్వాత స్థానంలో నిర్మల్ జిల్లా తాండ్రలో 6.6, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో 6.7, సంగారెడ్డి 6.8, కామారెడ్డి 7.6, నిజామాబాద్ 7.7, మెదక్ 8, జగిత్యాల 8, వికారాబాద్ 8.2, రాజన్నసిరిసిల్ల 8.6, సిద్దిపేట 8.6, రంగారెడ్డి 8.9, పెద్దపల్లిలో 9.5 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ వెల్లడించింది. ఇలా పలు జిల్లాల్లో 15 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక హైదరాబాద్ నగరంలోనూ పలు చోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు నమోదవగా ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శ్‌నగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.బీహెచ్‌ఈఎల్‌లో 7.4, గచ్చిబౌలి 9.3, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3 చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావతంతో చలిగాలులు విజృంభిస్తున్నాయి. దీంతో గత ఆరేళ్లలో ఎన్నడూలేని విధంగా ఉష్ణోగ్రతలు గరిష్టంగా నమోదవుతున్నాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు మరింత పడిపోతున్నాయి. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు.


## పార్లమెంట్ వేదికగా

- పాలస్తీనాకు ప్రియాంక గాంధీ మద్దతు




**టీ మీడియా, డిసెంబర్ 16,న్యూఢిల్లీ :** పాలస్తీనా ప్రజలకు పార్లమెంట్ వేదికగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎంపి ప్రియాంక గాంధీ మద్దతు తెలిపారు. పాలస్తీనా అనే పదం, పాలస్తీనా చిహ్నాలను ముద్రించిన బ్యాగ్‌తో సోమవారం పార్లమెంటుకు హాజరయ్యారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమానికి వ్యతిరేకంగా తన గొంతకను వినిపించడంతో పాటు అక్కడి ప్రజలకు సంఘీభావం ప్రకటించారు. గతంలోనూ ఆమె పాలస్తీనా ప్రజలకు మద్దతుగా వ్యాఖ్యానించారు. గాజాపై ఇజ్రాయిల్ ప్రభుత్వం జాతి విధ్వంస చర్యలు చేపడుతోందని ఈ ఏడాది జూన్‌లో పేర్కొన్నారు. ఇజ్రాయిల్ మారణహోమ చర్యలను ఖండించడం ద్వేషం, హింసను విశ్వసించని ఇజ్రాయిల్ పౌరులతో పాటు ప్రతి వ్యక్తి నైతిక బాధ్యత అని అన్నారు. నాగరికత, నైతికత కలిగిన ప్రపంచంలో వారి చర్యలు ఆమోదయోగ్యం కాదని అన్నారు. గాజాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని సమర్థిస్తూ అమెరికా కాంగ్రెస్‌నుద్దేశించి నెతన్యాహూ వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రియాంక పై విధంగా స్పందించారు. ఇటీవల ఎన్నికల్లో వయనాడ్ ఎంపిగా గెలుపొందిన ప్రియాంక గాంధీకి న్యూఢిల్లీలోని పాలస్తీనా రాయబార కార్యాలయం ఛార్జ్ డి అఫైర్స్ '( ఉప రాయబారి) అబెద్ ఎల్రాజెగ్ అబుజాజర్ గతవారం అభినందనలు తెలిపిన సంగతి తెలిసిందే.

## డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కోసం వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి వినతి



**టీ మీడియా, డిసెంబర్ 16, మక్తల్:** మక్తల్ నియోజకవర్గ కేంద్రంతో పాటు ఆత్మకూరులోనూ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి వినతిపత్రం అందించారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కార్యాలయంలో దామోదర్ రాజనర్సింహను కలిసి మక్తల్ నియోజవర్గంలో డయాలసిస్ సెంటర్ లేకపోవడంతో నియోజకవర్గ ప్రజలు సుమారు 100కు పైగా కిలోమీటర్లు ప్రయాణించి డయాలసిస్ సేవలు పొందాల్సి వస్తుందని, ఇది డయాలసిస్ రోగులకు చాలా ఇబ్బందిగా మారిందని తెలియజేశారు. వెంటనే మక్తల్,ఆత్మకూరులలో డయాలసిస్ సెంటర్లను ప్రారంభించి, డయాలసిస్ రోగులకు ఉపశమనం కలిగించాలని విన్నవించారు. స్పందించిన వైద్యాలకు శాఖ మంత్రి వెంటనే అధికారులను పిలిపించే మక్తల్ నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు కోసం కావాల్సిన చర్యలను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా డయాలసిస్ సెంటర్లు ప్రారంభిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.




## ట్రాక్టర్లపై ర్యాలీగా శంభూ బార్డర్‌కు రైతులు..

**టీ మీడియా, డిసెంబర్ 16,హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్‌లను నెరవేర్చాలంటూ రైతులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. పంజాబ్-హర్యానా మధ్యనున్న శంభూ బార్డర్‌లో రైతులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో భద్రతాబలగాలు శంభూ బార్డర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశాయి. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా బారికేడ్లను మరింత పెంచారు. పంటకు కనీస మద్దతు ధర సహా పలు డిమాండ్‌ల పరిష్కారం కోసం రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్నారు. కానీ కేంద్ర సర్కారు మాత్రం వారి ఆందోళనను పట్టించుకోవడం లేదు. పైగా పోలీసులతో వారిపై దాడి చేయిస్తోంది. కాగా, కేంద్రం తీరుకు నిరసనగా ఈ నెల 18న పంజాబ్‌లో రైల్‌రోకో నిర్వహించనున్నట్లు రైతులు ఇప్పటికే హెచ్చరించారు.

## మాజీ ఎమ్మెల్యేకు నివాళులు




**టీ మీడియా, డిసెంబర్ 16, వనపర్తి బ్యూరో :** వనపర్తి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, స్వాతంత్ర సమర యోధులు, ప్రజా డాక్టర్ కీర్తిశేషులు డాక్టర్ బాల కృష్ణయ్య వర్ధంతి సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటు చేసిన డాక్టర్. బాలకృష్ణయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది,ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ మాట్లాడుతూ, డాక్టర్ బాలకృష్ణయ్య ఎమ్మెల్యేగా, ప్రజా డాక్టర్ గా ప్రజలకు ఎంతో గానో సేవలు చేశారన్నారు. ఆయన సేవలను నేటికీ మరువలేక పోతున్నామని చిట్యాల నుండి వనపర్తి పట్టణానికి తాగునీటి సౌకర్యం కల్పించారు. చేసిన అభివృద్ధి పథకాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలుస రమేష్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు బండారు కృష్ణయ్య, పెండం నాగన్న యాదవ్, స్టార్ రహీం, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు మాదరావుపల్లి నీల స్వామి, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు చిట్యాల రాము, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ డి దానియేలు, బీఆర్ఎస్ పార్టీ నాలుగో వార్డు ఇన్చార్జి మాధవ పల్లి బాలరాజు, తోట శ్రీను తదితరులు పాల్గొని కీర్తిశేషులు డాక్టర్ బాలకృష్ణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

- పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు మండ్ల. దేవన్ననాయుడు



**టీ మీడియా, డిసెంబర్ 16, వనపర్తి బ్యూరో :** వనపర్తి 1వ వార్డు రాయిగడ్డలో సోమవారం సిబ్బంది నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు పరిశీలించారు. సర్వే వివరాలను సర్వే జరుగుతున్న సిబ్బందిని అధికారులతో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం బెడ్ రూమ్ ల పేరుతో దందాలు కొనసాగించారని, ఏ వార్డుల్లో గాని ఒక్క గ్రామంలో పేదవాడికి ఇండ్లు మంజూరు చేసిన పాపాన పోలేదని విమర్శించారు. ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సంకల్పంతో పగడ్బందీగా అధికారులతో సర్వే ద్వారా వివరాలు సేకరిస్తున్నారన్నారు. ప్రజా నాయకుడు వనపర్తి ఎమ్మెల్యే మెఘారెడ్డి నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను అంద జేయాలని సంకల్పంతో ముందుకెళ్తున్నారని హర్షం వ్యక్తం చేస్తూ దేవన్న నాయుడు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. అర్హులందరూ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధి పొందేందుకు సర్వే సిబ్బందికి సహకరించి తమ తమ వివరాలను మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయించు కోవాలని దేవన్న నాయుడు సూచించారు.

## అయ్యప్పల అన్నదానం ప్రారంభించిన సీఐ

- ఆధ్యాత్మికతతో ప్రశాంత జీవనం - సీఐ తిరుపతిరెడ్డి



**టీ మీడియా, డిసెంబర్ 16,కారేపల్లి :** కారేపల్లి గంగమ్మతల్లి ఆలయం ప్రాంగణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ అయ్యప్ప పీఠం వద్ద సోమవారం అన్నదానాన్ని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి ప్రారంభించారు. అయ్యప్ప స్వామి మండల దీక్షదారులకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) అన్నదానంను ఏర్పాటు చేశారు. దానిని సీఐ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో ప్రశాంతమైన జీవనం సాధ్యమన్నారు. మనం చేసే పనులు మానవత్వాన్ని పరిమళించే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. 41 రోజులు కఠిన నియమాలతో దీక్షలు చేసిన అయ్యప్పలను సీఐ అభినందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబోయిన ఉమాశంకర్, సురేందర్ మనియార్, పోలగాని శ్రీనివాస్, ఎండీ.హనీఫ్, కడియాల సుధాకర్, ఎండీ.యాకూబ్ అలీ, షంషుద్దీన్, భూక్యా వెంకన్న, గురుస్వాములు పాలిక సారయ్య, తేజావత్ శంకర్, సంగు సాయి తదితరులు పాల్గొన్నారు.




## తల్లికి పరీక్ష.. బిడ్డకు హోంగార్డు రక్ష

**టీ మీడియా, డిసెంబర్ 16,వేములవాడ :** ఖాకీల్లో కర్కశత్వం ఉంటుందని అందరూ అంటారు.. కానీ వారిలో కూడా మానవత్వం ఉంటుందని మరోసారి నిరూపించారు ఓ మహిళ హోంగార్డు. రాష్ట్ర వ్యాప్తంగా రెండవ రోజు గ్రూప్-2 పరీక్షలు కొనసాగుతుండగా, సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధిలోని దామిక డిగ్రీ కళాశాలలో పరీక్ష రాయడానికి ఒక మహిళా అభ్యర్థి తన రెండు నెలల పాపాతో వచ్చారు.తల్లి పరీక్ష రాయడానికి పరీక్ష కేంద్రంలోకి వెళ్లడంతో నానామ్మ దగ్గర ఉన్న పాపా ఏడుపు అందుకుంది. చిన్నారి ఎంతకీ ఏడుపు ఆపకపోవడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డు షాహనాజ్ గమనించి పాపను ఎత్తుకొని లాలించి ఆడించడంతో చిన్నారి ఏడుపు మానింది.

# ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- మార్చి 5 నుంచి 15 వరకు




**టీ మీడియా, డిసెంబర్ 16,హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ వార్షిక పరీక్ష షెడ్యూల్ సోమవారం (డిసెంబర్ 16) విడుదలైంది. ఈ షెడ్యూల్ ప్రకారం మార్చి 5 నుంచి 15 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. జనవరి 29న ఇంటర్ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, జనవరి 30న పర్యావరణ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జనవరి 31న, సెకండ్ ఇయర్‌కు ఫిబ్రవరి 1న నిర్వహిస్తారు.

**తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యుల్ ఇదే..**

**ఫస్ట్ ఇయర్ పరీక్షల తేదీలు ఇవే**

05-03-2025 - పార్ట్-2 సెకండ్ ల్యాంగ్వేజ్
07-03-2025 - పార్ట్-1 ఇంగ్లీష్ పేపర్
11-03-2025 - మాథ్స్ పేపర్ 1%ూ%, బోటని పపెర్-1 , పొలిటికల్ సైన్స్ పేపర్-1
13-03-2025 - మ్యాథ్స్ పేపర్ 1%దీ% , జూలాజి పేపర్ -1, హిస్టరీ పేపర్-1
17-03-2025 - ఫిజిక్స్ , ఎకనామిక్స్
19-03-2025 - కెమిస్ట్రీ , కామర్స్

సెకెండ్ ఇయర్ పరీక్షల తేదీలు ఇవే
06-03-2025 - పార్ట్-2 సెకండ్ ల్యాంగ్వేజ్
10- 03-2025 - పార్ట్-1 ఇంగ్లీష్
12-03-2025 - మాథ్స్ పేపర్ 2%ూ%, బోటని , పొలిటికల్ సైన్స్
15-03-2025 - మ్యాథ్స్ పేపర్ 2%దీ% , జూలాజి, హిస్టరీ
18-03-2025 - ఫిజిక్స్ , ఎకనామిక్స్
20-03-2025 - కెమిస్ట్రీ , కామర్స్



## వధూవరులకు శుభాకాంక్షలు

- ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, డిసెంబర్ 16, వనపర్తి బ్యూరో :** ఖిల్లా ఘణపురం మండలం కమలోద్దిన్ పూర్ గ్రామానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వంశీ వివాహానికి రాలేక పోయినందున మరుసటి రోజు సోమవారం ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్ , డాక్టర్ నరేందర్ గౌడ్ ,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం దేవన్న యాదవ్, పి యాదగిరి, అజీమ్, గోవింద నాయక్ , సంజీవ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**చెక్కులను పంపిణీ**

ఖిల్లా గణపురం మండల కేంద్రానికి ముఖ్య అతిథిగా వచ్చిన డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపించాల్సిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ మామిడిమాడ, జి బాలమ్మ, ఘనపూర్, ఎస్ జ్యోతి, రోడ్డుమీది తండా, సయ్యద్ అహ్మద్, కొత్తపల్లి. శ్రీనివాసులు, కే బాబు, సోలిపూర్. ఎం లలిత,డీకే తాండ. వీరందరికీ 2,18000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్ చేతులు మీదుగా చెక్కులు పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు నరేందర్ గౌడ్ ,ఎం దేవన్న యాదవ్ , కే బాల్ రెడ్డి, మున్నూరు జయకర్, పి యాదగిరి నరేష్ యాదవ్, సయ్యద్ అహ్మద్, అజీమ్, వేణుగోపాల్ రెడ్డి,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే మున్సిపాలిటీ

- బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ప్రశాంత్ రెడ్డి



**టీ మీడియా ,డిసెంబర్ 16, దేవరకద్ర :** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రాన్ని మున్సిపాలిటీగా ప్రకటించే విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి సూచించారు ఈ విషయమై సోమవారం ఆయన దేవరకద్ర విలేకరుల సమావేశంలో మాట్లాడారు మున్సిపాలిటీ ఏర్పాటుకు తాము ఏమాత్రం వ్యతిరేకం కాదని కాకపోతే అభివృద్ధి పరంగా ఉపాధి పరంగా ప్రజలకు అన్ని రకాల వసతులు కల్పించిన తర్వాత మున్సిపాలిటీ ప్రకటిస్తే బాగుంటుందని కోరారు ఇప్పటికే ఆరోఓబీ ఏర్పాటుతో గేటు మూత మూత వల్ల చాలా వ్యాపారాలు దెబ్బతిన్నా అని, కనీస సర్వీస్ రోడ్లు లేవు, బడ్జెట్ ఉన్న పనులు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. బస్టాండ్ లోపలికి బస్ లు వేళ్ళని పరిస్థితి ఉంది. ఆలోచన లేని ప్రణాళికల వల్ల అభివృద్ధి పరంగా ఆగిపోయామని ఉపాధి పరంగా ప్రజలు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మున్సిపాలిటీ ఏర్పాటుకు ప్రజాభిప్రాయం సేకరించాలి, లాభ- నష్టంలు ప్రజలకు వివరించి, మున్సిపాలిటీ ఏర్పాటయితే ఐదు గ్రామాలకు ఉపాధి హామీ పనులు నిలిచిపోతాయి, వ్యాపారులు స్థానిక ప్రజల నుంచి ట్యాక్సీలు, వేగంగా పెరుగుతాయి. రియల్ ఎస్టేట్ పరంగా సామాన్యులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి. సరైన ప్రణాళికలు, ప్రజలకు ఉపాధి రూపొందించిన అనంతరం మున్సిపాలిటీ ఏర్పాటును చేస్తే బాగుంటుందనీ, దేవరకద్ర ప్రజల ఆరాధ్య దైవం వీరప్పయ్య స్వామి వద్ద రాజకీయలు చేయరాదని అలయ అభివృద్ధి, ప్రజల ఉపాధి కొరకు ఏర్పాటు చేసిన 54 షాప్ లతో కూడిన కాంప్లెక్స్ పనులు పూర్తి అయిన ఇంకా ప్రారంభం చేయలేదని, రెండేళ్ల లో పూర్తి చేయవలసిన పనులు వారి వ్యక్తిగత కారణాలవల్ల నాలుగేళ్లు చేశారు. పనులు పూర్తయి సంవత్సరమవుతున్న షాపింగ్ కాంప్లెక్స్ ను ఓపెన్ చేయకపోవడం వల్ల కిరాయిల రూపంలో దేవాదాయ శాఖకు రావలసిన అనగా 54 షాపు లకు గాను సంవత్సరంకు గాను (12 లక్షల 96 వేలు) నష్టం వాటిల్లింది.ప్రజలకి మంచి జరిగేది చేయాలి.డబ్బుల కోసమే అయితే సొంత వ్యాపారం చేసుకోవాలి. ప్రజల సేవ కోసమే రాజకీయాలోకి రావాలి. పనులు పూర్తయి సంవత్సరం అవుతున్న కేవలం ఇగో, వ్యక్తిగత కక్ష ల ఎండోమెంట్ షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించకపోవడం దారుణం అని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి అభిప్రాయపడ్డాడు.రెండేళ్ల లో పూర్తి చేయవలసిన పనులు వారి వ్యక్తిగత కారణాలవల్ల నాలుగేళ్లు చేశారు,పనుల పూర్తి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహారించిన గత ఎమ్మెల్యే, పనులు పూర్తి అయిన ప్రారంభించని ప్రస్తుతం ఎమ్మెల్యే ఇద్దరు కలిపి రెండు సంవత్సరాలకు గాను 25లక్షల 92వేలను గుడికి చెల్లించాలి. దేవరకద్ర సమీకృత గురుకుల (ఇంటిగ్రేటెడ్ స్కూల్) 100 నుంచి 120 కోట్ల తో అన్ని వసతులు ఉన్న దేవరకద్ర, చిన్న చింతకుంట వంటి హెడ్ క్వార్టర్ లో కాకుండా కనీస రవాణా మార్గం లేని ప్రాంతంలో ఎమ్మెల్యే సొంత గ్రామంలో ఏర్పాటు చేయడం ఎంత వరకు సబాబు, 2000- 2500 వరకు పిల్లలు ఉండే పాఠశాలను , కెమికల్ ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేస్తే పిల్లల, పాఠశాల సిబ్బంది ప్రాణాలతో చెలగాటం అడినట్లే అవుతుందనిఈ విషయంపై పునరాలోచించా లన్నారు.

